# వదలనురా నిను రఘురామ..

**చిత్రం: కల్పన (1977)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: చక్రవర్తి**

**పల్లవి:**

వదలనురా నిను రఘురామ..

వదలనురా నిను రఘురామ!!

నా జీవితమే నవపారిజాతము

నా జీవితమే నవపారిజాతము

ఏనాడూ అది నీకే.. అంకితము!!

వదలనురా నిను రఘురామ..

**చరణం 1:**

నా భావములో జీవము నీవే.. నా గానములో మాధురి నీవే..

నా భావములో జీవము నీవే.. నా గానములో మాధురి నీవే..

తోడూ నీడా మనుగడ నీవే..

తోడూ నీడా మనుగడ నీవే..

నను నడిపించే దైవము నీవే॥

వదలను.. వదలను..

వదలనురా నిను రఘురామ॥

## చరణం 2:

కోరను ఎపుడూ సిరిసంపదలు.. అడగను నిన్నూ వేరే వరములు॥

కోరను ఎపుడూ సిరిసంపదలు.. అడగను నిన్నూ వేరే వరములు॥

పావనమౌ నీ పదములె చాలు..

పావనమౌ నీ పదములె చాలు..

నను పాలించే సౌభాగ్యాలు॥

వదలను.. వదలను..

వదలనురా నిను రఘురామ॥

నా జీవితమే నవపారిజాతము

ఏనాడూ అది నీకే.. అంకితము॥